quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 235 | శుక్రవారం, మే 17 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com



### తెలంగాణలో ఉరుములతో

# దంచికొట్టిన వాన

## ఈదురుగాలులతో పలుచోట్ల విద్యుత్ అంతరాయం



**హైదరాబాద్,మే16(క్విక్ టుడే) :** తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ నగరంలో కుండపోత వర్షం కురిసింది. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, నిజాంపేట్, హైదర్‌నగర్, బాచుపల్లి, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, నాగారం, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, బహదూర్‌పల్లి, షేక్‌పేట, రాయదుర్గం, పంజాగుట్ట, బోరబండ, రెహమత్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏకధాటిగా బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ వృక్షాలు నేలకూలాయి. వర్షానికి జనజీవనం స్థంభించింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

మిగతా 2లో...

### రైతు సమస్యలపై బిఆర్ఎస్

# ఆందోళన

### - రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు..ధర్నాలు



**హైదరాబాద్,మే16(క్విక్ టుడే) :** ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, మద్దతు ధరలు, రుణమాఫీ తదితర అంశాల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు ఆందోళనలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రైతులు కన్నెర్రజేశారు. వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఏడిపించిన ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్న తీరుపై అన్నదాతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు..గురువారం రాష్ట్ర వ్యాప్తంగా( అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన

మిగతా 2లో...

### కవిత లిక్కర్ కేసు విచారణలో

## సీబీఐకి నోటీసులు జారీ చేసిన హై కోర్టు



**న్యూఢిల్లీ,మే16(క్విక్ టుడే) :** ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. సీబీఐ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈ పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం.. సీబీఐకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మే24 వాయిదా వేసింది.

### వర్షాలపై అప్రమత్తంగా

# ఉండాలి

### - అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్,మే16(క్విక్ టుడే) :** హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. గురు వారం సాయంత్రం సచివాలయంలోని అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటి కప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలపై సచివాల యంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో రేవంత్ రివ్యూ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. సీఎం రేవంత్ సెక్రటేరియట్‌లో నిర్వహిస్తున్న సమావేశంలో రాష్ట్రానికి వివిధ మార్గాల్లో వచ్చే

మిగతా 2లో...

### తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికపై

# పార్టీల దృష్టి




**హైదరాబాద్,మే16(క్విక్ టుడే) :** తెలంగాణ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక హదహుడి మొదలైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. పోటీ చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈనెల 27 న పోలింగ్ జరగనుండడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి. బిజెపి నుండి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో అన్నారు. పోలింగ్ కు పది రోజుల సమయం ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. 2021 వ సంవత్సరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ అర్ ఎస్ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పల్ల రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2021 జరిగిన ఎన్నికల్లో

మిగతా 2లో...




## కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

### సుప్రీంలో వాదనలు వినిపించిన ఇడి - బెయిల్ విషయంలో రాజీ లేదని సుప్రీం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,మే16(క్విక్ టుడే) :** లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ గెలిస్తే జూన్ 2వ తేదీన తిరిగి తాను జైలుకెళ్లాల్సిన అవసరం ఉండదని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సోమవారం జరిగిన

మిగతా 2లో...

### రుణమాఫీ పథకం

## విధివిధానాలపై కసరత్తు

- ఖరీఫ్ నుండి అమలు అయ్యే పంటల భీమా
- పథకం అమలుపై రైతులు, రైతు సంఘాలతో చర్చలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,మే16(క్విక్ టుడే) :** రుణమాఫీ పథకం విధివిధానాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించారు. ఖరీఫ్ 2024 నుండి అమలు అయ్యే పంటల భీమా విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. టెండర్లలో పేర్కొనే నిబంధనలు, ముందుకు వచ్చే కంపెనీలకు ఉన్న అర్హతలు.. మున్నగునవన్నీ ఒకటికి రెండు సార్లు పరిశీలించుకొని, రైతులు పంటనష్టపోయిన సందర్భంలో ఈ భీమా పథకం వారిని ఆదుకొనే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. పథక అమలుకు ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను కూడా పరిగణలోనికి తీసుకోవాల్సిందిగా సూచించారు. మరోవైపు..

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షాలు

మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోనూ వర్షం కురుస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, కోకాపేట్, హిమాయత్ నగర్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు మొదలయ్యాయి. మరోవైపు, వచ్చే 5 రోజులపాటు రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో హెచ్చరికలను జారీ చేసింది. బుధవారం తూర్పు విదర్భ దాని పరిసర ప్రాంతాలలో కొనసాగిన ఆవర్తనం గురువారం మధ్యప్రదేశ్ నైరుతి ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నట్లు పేర్కొంది.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆదాయంపై అధికారులతో చర్చిస్తున్నారు. వాణిజ్య పన్ను, రవాణా, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, స్టాంప్స్, మైనింగ్ శాఖల్లో ఆదాయ రాబడి వివరాలపై సీఎం ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం నిధుల సేకరణపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఆదాయవనరులను అన్వేషిస్తోంది.

## రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఆందోళన

కార్యక్రమాలు చేపట్టారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులపై ధర్నా చేపట్టారు. వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికపై పార్టీల దృష్టి

బీ అర్ ఎస్ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిజెపి నుండి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టలేదు. 2021 ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న నువ్వానేనా అన్నట్టుగా పోటీ పడగా పల్లా విజయం సాధించారు. ఈ నెల 27 న పోలింగ్ జరగనుండడంతో 10 రోజుల సమయం ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీ అర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బిజెపి అభ్యర్థిగా గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి తోపాటు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న బీ అర్ ఎస్, కాంగ్రెస్ మధ్య పోటి ఉండనుంది. తీన్మార్ మల్లన్న 2021 ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోయారు. ఈ సారి ఓటమి సానుభూతితో పాటు కాంగ్రెస్ అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. ఇక బీ అర్ ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి బిట్స్ ఫీలాని స్టూడెంట్ గా పేరుంది. అంతే కాకుండా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు బీజీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా పనిచేశారు. అంతే కాకుండా బీ అర్ ఎస్ లో పల్లా వర్గంగా పేరుంది. కాబట్టి పల్లా రాజేశ్వర్ రెడ్డి , రాకేష్ రెడ్డి కోసం తీవ్ర కృషి చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి పెద్దగా ప్రభావం చూపెట్టక పోవచ్చు. ఎందుకంటే ప్రేమేందర్ రెడ్డి గత రెండు ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపెట్టలేదు. అంతేకాకుండా బిజెపి నుండి కొంత ఓటింగ్ రాకేష్ రెడ్డికి పోలింగ్ అయ్యే అవకాశం లేకపోలేదు. కాబట్టి పోటీ ఇద్దరి మధ్య ఉందని చెప్పవచ్చు. 2021 ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ ఓటు హక్కును ఐదు లక్షల మందికిపైగా నమోదు చేసుకున్నారు. ఉప ఎన్నికపై ఇతరుల పట్టభద్రులకు పెద్దగా ఆసక్తి లేకపోవడంతో ఓటింగ్ నమోదుకు వెనుకడుగు వేశారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలో 4 లక్షల 27 వేల 289 మంది పట్టభద్రులు మాత్రమే తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. అయితే మూడు జిల్లాల పరిధిలో పట్టబద్రుల సంఖ్య లక్షల్లో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేసుకున్నందుకు పట్టభద్రుల ఆసక్తి చూపలేదని చెప్పవచ్చు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో కూడా ఓటు వేసేందుకు పట్టభద్రులు ఉత్సాహం ప్రదర్శిస్తారా అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బిజెపి పార్టీలు ఛాలెంజ్ గా తీసుకున్నాయి.

## రుణమాఫీ పథకం విధివిధానాలపై కసరత్తు

పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫరాకు విధివిధానాల రూపకల్పన చేశారు. వెంటనే సరఫరా ప్రారంభించి, సరఫరాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడగలరని టీఎస్ సీడ్స్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మొదటి విడత పంటనష్ట పరిహారం రూ.15 కోట్లు పంపిణీ పూర్తయినందున, రెండోవిడత ఏప్రిల్ మాసములో, మూడోవిడత మే మాసములో జరిగిన పంట నష్ట వివరాల సమర్పణకు ఆదేశాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే.. మట్టి నమూనా పరీక్షా కేంద్రాల సామర్థ్యం అనుసరించి, వెంటనే రైతుల విజ్ఞప్తి మేరకు అవసరమున్న రైతుల పొలాల మట్టి నమూనాలు సేకరించి ఫలితాలు వచ్చే నెలాఖరులోగా అందచేసేటందుకు ప్రణాళిక చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వరి కొయ్యలు కాల్చకుండా యుద్ధప్రాతిపదికన రైతులకు అవగాహన కల్పించడం, అప్పటికీ వినకపోతే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వరికొయ్యలు తగలపెడితే జరిమానాలు విధించాల్సిందిగా మంత్రి ఆదేశాలు ఇచ్చారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు కొనుగోళ్ళను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసేవిధంగా ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కేటాయించిన భూములలో ఆధునిక సాంకేతికతతో పండ్లతోటల పెంపు మరియు నిర్వహణ బాధ్యతలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు.ఆయిల్ ఫాం కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు.. మల్బరీ సాగుకు అనుకూల ప్రాంతాలను ఎంపిక చేసి పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో మ్యాచింగ్ గ్రాంటు బకాయి నిధుల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల సహకార సంఘాలలో సభ్యుల గుర్తింపు మరియు పదవీకాలం ముగిసిన సంఘాల ఎన్నికల నిర్వహణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

ఎన్నికల ప్రచారంలో అన్నారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగంపై ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఇడి పిటిషన్ దాఖలు చేసింది. ఇడి తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలపై 'అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం.. దీనిపై మేం ఏమీ చెప్పలేం' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసి, ఆయన్ని జైలు పంపాలన్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. కాగా, కేజ్రీవాల్ ఎప్పుడు కోర్టులో లొంగిపోవాలో తమ ఆదేశాల్లో స్పష్టంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు ఆదేశమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. చట్టపాలన ఆధారంగానే ఉంటుందని, తాము ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదని.. అదంతా కేజ్రీవాల్ ఊహేనని.. ఇందులో మాట్లాడడానికి ఏమీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను అభిషేక్ మను సింఘ్వీ ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. ఢిల్లీ సీఎంను అరెస్టు చేయడం సబబు కాదన్నారు. అతని రిమాండ్ కూడా సరైనది కాదని పేర్కొన్నారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌లో ఎలాంటి పక్రియ ఉల్లంఘన జరగలేదని ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు సొలిసిటర్ జనరల్‌ను కోరుతూ పిటిషన్ విచారణకు యోగ్యమైనదా లేదా అనే అంశంపై చర్చించాలని కోరింది. ఈ కేసులో సెక్షన్ 19ని ఉల్లంఘిస్తే కోర్టు జోక్యం చేసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ విషయమై గతంలో ఆయన పిటిషన్ దాఖలు చేసినా అప్పట్లో వినలేదు. ఎన్నికల సమావేశాల్లో కేజ్రీవాల్ ప్రకటనను ఈడీ వ్యతిరేకించింది. విచారణ సందర్భంగా కోర్టు ముందు కేజ్రీవాల్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ.. ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటు వేస్తే జూన్ 2న జైలుకు వెళ్లనని కేజ్రీవాల్ తన సమావేశాల్లో చెబుతున్నారని ఈడీ పేర్కొంది. దీనిపై జస్టిస్ ఖన్నా మాట్లాడుతూ.. మా ఉత్తర్వు స్పష్టంగా ఉందన్నారు. 'కేజ్రీవాల్‌కు ఎప్పటి వరకు ఉపశమనం లభిస్తుందో మేము మధ్యంతర బెయిల్ గడువును నిర్ణయించాము. మా ఆర్డర్ స్పష్టంగా ఉంది. ఎవరు ఏం మాట్లాడుతున్నారో అనే అంశంపై ఎలాంటి ఆందోళన లేదు. చట్టపరమైన సమస్యలపై మాత్రమే చర్చను ఉంచితే మంచిది.' అని స్పష్టం చేశారు.సాక్ష్యాలను అంచనా వేయడానికి అతను న్యాయపరమైన అధికారాలను ఉపయోగించకూడదు. ఒకరి ఫిర్యాదుపై అరెస్టు చేస్తే, సీఆర్పీసీ ఆధారంగా అరెస్టు చేస్తామన్నారు.
















# జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలి

**- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో చైర్మన్ శరత్ చంద్రారెడ్డి**





**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, (క్విక్ టుడే న్యూస్) :** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు దగ్గరగా ఉండటం వల్ల ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్చంద్రారెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జడ్పీ సి ఈ ఓ దిలీప్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉందన్నారు. అధికారుల కృషి, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ , జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా ఉద్యానవన శాఖ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ అంశాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజాప్రతినిధులకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానమిస్తూ జిల్లా విద్యా శాఖాధికారి రాబోయే విద్యా సంవత్సరం లోగా విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలూ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిశ్రమల శాఖాధికారి సమాధానమిస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుండి 11192 అనుమతులు ఇప్పించడం జరిగిందన్నారు. కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు 230 యూనిట్లకు అనుమతి ఇచ్చామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధికల్పన పథకం కింద 373 యూనిట్లకు అనుమతి ఇచ్చామని వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి సమాధానమిస్తూ ప్రస్తుతం జిల్లాలో 145945 పింఛన్లకు గాను 34 .73 కోట్లు ప్రతి నెల పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహించి 3580 మంది దివ్యంగులకు సదరం సర్టిఫికెట్ లు జారీ చేయడం జరుగుతుందన్నారు. స్త్రీ నిధి పథకం ద్వారా 40001 నుండి 5 లక్షల వరకు చిన్న పెద్ద తరహా వ్యాపారాల కోసం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ శాఖాధికారి సమాధానమిస్తూ గ్రామాలలో 61 సేగ్రిగేషన్ షెడ్డుల నిర్మాణం, 61 వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనములు నిర్మించడం జరిగిందన్నారు. పరిశుద్ధ నిర్వహణ, పంచాయతీ అవార్డులు, పరిశుద్ధ నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల యాదగిరి మృతదేహానికి నివాళులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 16. (క్విక్ టుడే) :** నల్లగొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన ఆవుల యాదగిరి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు వారి స్వగృహానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# పట్టుదలతో పని చేస్తే విజయం మనదే

**- ఉద్యోగులను, యువత ను మోసం చేసింది కాంగ్రెస్**
**- నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ ను కలవాలి**
**- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 16. (క్విక్ టుడే ) :** ఉద్యోగులు ,యువతను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని, మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలనే కృతనిచ్ఛయంతో యువత ఉద్యోగులు ఉన్నారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. నల్గొండ- వరంగల్ ,ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం లో అనుసరించాల్సిన విధివిధానాలపై శ్రేణుల కు దిశా నిర్దేశం చేశారు. ప్రచారంలో ఓటర్లను కలుస్తున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరుద్యోగులు, యువత ఎండగడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయానికి కావలసిన సానుకూల వాతావరణం నియోజకవర్గం లో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సిద్ధంగా ఉన్న ,ప్రతి ఓటర్ ను కలవాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల తరహాలో వారం రోజులు బిఆర్ఎస్ శ్రేణులు ప్రజా క్షేత్రంలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. మన పని విధానమే మన విజయానికి నాంది అని తెలిపారు. సిట్టింగ్ స్థానాన్ని బి.ఆర్.ఎస్ నిలబెట్టుకోవడం ఖాయమన్నారు. ఇంకా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ ఒంటెద్దు నరసింహారెడ్డి పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి కి

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**మాజీ మంత్రి, బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 16. (క్విక్ టుడే) :** విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి ప్రేమేంధర్ రెడ్డి అని, అట్టబద్ధుల ఉప ఎన్నికల్లో గుజ్జుల మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి బిజెపి చేరికల కమిటీ ఛైర్మన్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కోరారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు న్యాయకత్వం వహించే వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. 40 ఏండ్ల త్యాగానికి ఎన్ని వడుదొడుకులు వచ్చిన పార్టీని అంటి పెట్టుకొని ఉన్నారు. 34 నియోజకవర్గాలకు ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంచార్జి ని నియమించి పట్టభద్రులను దగ్గర అయ్యేలా చేస్తాం అన్నారు. ప్రజలకు పాలన అందించే సత్తా.. శక్తి ఒక్క బీజేపీ కి మాత్రమే ఉంది, కేవలం ఒక్క ప్రాంతానికి పరిమితం అనుకున్నరు కానీ దేశం అంత బీజేపీ చాలా గట్టి పోటీ ఇస్తూ ఉంది అన్నారు. 17 నియోజకవర్గ ల్లో మోడీ గెలవాలి అని ప్రజలు ఓట్లు వేశారు, బీజేపీకి యువత మొత్తం సహకరించారు. బుద్ధి జీవులు అందరూ బీజేపీ కి మద్దతు గా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి కానీ నేడు మొబైల్ వల్ల క్షణాల్లో అన్ని విషయాలు తెలుస్తున్నాయి, మాకు ఐటీ ఉద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగులు, యువత మా ఎన్నిక కోసం ప్రయత్నం కీలకంగా పని చేసారు. మన పట్టభద్రుల అందరూ కూడా గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి ని గెలిపించాలి అని కోరారు. ప్రజా స్వామ్యం పరిణవిల్లాలి అంటే ప్రభుత్వం స్ట్రాంగ్ గా ఉండాలి.ప్రేమేంధర్ కి ప్రజల సమస్య ల మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి.అతి తక్కువ కాలం లో ప్రజల చేత నుండి ఛీ కోట్టించుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ చరిత్ర మన అందరికి తెలుసు కేసీఆర్ ని ఓడగొట్టడానికి కాంగ్రెస్ కి ఓటు వేశారు,మళ్ళీ కాలి పోయిన మోటార్లు,దందాలు,ఎండిపోయిన కాలువలు దర్శనం ఇస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో పట్టభద్రుల తో మాట్లాడుతాం.. మేధో సంపన్న ఘర్షణ జరగాల్సిందే అలాగే అందరికి మేము ఏమి చేస్తాం అనేది చెప్పి ఓటు అడుగుతం అన్నారు. 12 సీట్లు గెలుస్తుంది. పెద్దపల్లి ఎంపీ నేతగాని వెంకటేష్ నేత మాట్లాడుతూ ఈ మూడు జిల్లాల్లో ఉన్న పట్టభద్రులు బిజెపికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. 3.8 మిలియన్ డాలర్ల జిడిపి ఉంది. అంటే అది మోడీ వల్లనే అన్నారు. పట్టభద్రులందరూ ప్రేమేందర్ రెడ్డిని దీవించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు కలిసిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, మాదగోని శ్రీనివాస్,పిల్లి రామరాజు,విరెళ్లి చంద్ర శేఖర్ గోలి మధుసూదన్ రెడ్డి, నూకల వెంకటనారాయణ రెడ్డి, పొతేపాక సాంబయ్య, శ్రీదేవి రెడ్డి, నివేదిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలకు అధికారుల అనుమతి తీసుకోవాలి

**శాసన మండలి ఉప ఎన్నికలో సభలు, సమావేశాలపై జిల్లా ఎస్పి చందనా దీప్తి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 16. (క్విక్ టుడే ) :** వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. అభ్యర్థులు వారి ప్రచారంలో కులం, మతం, ఎదుటి వ్యక్తులను దూషించడం, ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని ,ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని అన్నారు. సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టరాదని అన్నారు.ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే సి- విజిల్ ద్వారా అప్ ద్వారా పిర్యాదు చేయవచ్చని అన్నారు.

# సమాజ మార్పు కోసం పోరాడే వారే కమ్యూనిస్టులు

**- అమరుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి**
**- నన్నూరిఅంజిరెడ్డి సంతాప సభలో తమ్మినేని పిలుపు**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 16. (క్విక్ టుడే ) :** దోపిడీ, అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడే వారే కమ్యూనిస్టులు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తిప్పర్తి మండలం ఏ దుప్పలపల్లి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ నన్నూరి అంజిరెడ్డి సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ నిరంతరం పేదల హక్కుల కోసం పోరాడిన అంజిరెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. వారి ఆశయాలు ఆదర్శాలు నేటి యువతరానికి మార్గదర్శకం అని అన్నారు. కమ్యూనిస్టులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని మానవ సమాజానికి కూడు, గూడు, ఉపాధి, ఉచిత విద్యా, వైద్య సదుపాయాలు అందడం కోసం పనిచేస్తారని గుర్తు చేశారు. తన జీవితకాలం ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ తన మరణానంతరం వారి పార్టీల దేహాన్ని మెడికల్ విద్యార్థుల వైద్య విద్య కోసం హాస్పిటల్ కు అందజేయడం అభినందనీయమని అన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కామ్రేడ్ నన్నూరి అంజిరెడ్డి గత 40 సంవత్సరాలుగా రైతు వ్యవసాయ కార్మిక సంఘాలలో పనిచేస్తూ ప్రజల కు సేవచేసి వారి అభిమానాన్ని పొందడమే నిజమైన జీవితమని అది అంజిరెడ్డి ప్రజాభిమానాన్ని పొందాడు అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం సయ్యద్ హాశిం, పాలడుగు నాగార్జున చిన్నపాక లక్ష్మీనారాయణ పాలడుగు ప్రభావతి సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం గంజి మురళీధర్ దండెంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ మండల కార్యదర్శి మన్నెం బిక్షం కుటుంబ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి -కీర్తి, మందడి సువర్ణ, నన్నూరి కౌసల్యమ్మ, సిపిఎం తిప్పర్తి మండల నాయకులు బిరెడ్డి సీతారాం రెడ్డి భీమగాని గణేష్ ఆకిటి లింగయ్య శశిధర్ చెనగోని వెంకన్న జంజరాల ఉమా యం.డి లతీఫ్ గండమళ్ళ రాములు దోంగరి వెంకన్న భీమగాని శ్రీనివాసులు మైల సైదులు వంగల యాదగిరి రెడ్డి శివలింగం అశోక్ రెడ్డి గంజి రాములు శ్రీనివాస్ రెడ్డి గండమల్ల యాదగిరి సంజీవరెడ్డి కోట్ల గోవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డి నల్పరాజు యాదయ్య శంకర్ శరత్ బిక్షం శ్రీను లింగయ్య బ్రహ్మచారి శంకరాచారి పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 16. (క్విక్ టుడే)** పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. ఈనెల 27వ తేదిన జరుగనున్న వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక రెండుసార్లు ఈ నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచారని..మళ్ళీఈ ఎన్నికలలో సమర్ధ వంతంగా పనిచేసిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుముల రాకేష్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలని కోరారు..ఈ గెలుపుతో వచ్చే.. స్థానిక సంస్థల ఎన్నికలలో మరింత ఉత్సాహంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేస్తారని.. అందుకే ఈ ఎన్నికలను సవాలుగా స్వీకరించి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ను వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు. నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాకేష్ రెడ్డి విజయానికి కృషి చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి,నారబోయిన బిక్షం, కాంచనపల్లి రవీందర్ రావు,కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు మారగొని గణేష్ వట్టిపల్లి శ్రీనివాస్,సయ్యద్ జాఫర్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు, కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శులు. బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వరరావు, యాట జయప్రద రెడ్డి పలువురు వార్డు ఇన్‌చార్జిలు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్

## బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 16(క్విక్ టుడే):** మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుందని నాయకులు వనమా రాఘవేంద్రరావు అన్నారు. రైతు సమస్యలపై గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు వంకలు పెడుతుందని విమర్శించారు. రైతులకు 500 రూపాయల బోనస్ ను ఎటువంటి వంకలు పెట్టకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీపీలు బాదావత్ శాంతి, సోనా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, పట్టణ, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీర్ల ఫౌండేషన్ సేవలు మరువ లేనివి



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కర్నె శేఖర్ ఇటీవల జరిగిన యాక్సిడెంట్లో వెన్నుపూస విరగడంతో నడవలేని పరిస్థితులలో హైదరాబాద్ హాస్పిటల్ కు పోవాలంటే నిరుపేద కుటుంబం కాబట్టి విషయం చెప్పగానే బీర్ల ఫౌండేషన్ వైస్ చైర్మన్ వీరసరపు యాదగిరి గౌడ్ వెంటనే స్పందించి బీర్లా ఫౌండేషన్ అంబులెన్స్ ను గుండాలకు పంపించినారు ఆ నిరుపేద కుటుంబం గ్రామస్తులు బీర్ల ఫౌండేషన్ సేవలను అభినందిస్తున్నారు.

# ఆశాలకు రెమ్యూనేషన్ చెల్లించాలి

## ఎన్నికల విధులు నిర్వహించిన వర్కర్లు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు సీఐటీయు వినతి పత్రం



**చెన్నూర్,మే 16. క్విక్ టుడే న్యూస్:** ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.సమ్మక్క ఆశా యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశ వర్కర్లకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనేషన్ డబ్బులు పూర్తిగా అధికారులు చెల్లించలేదు. కొంతమంది ఆశాలకు మాత్రమే ఇచ్చారు. అదే విదంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆశాలు అందరు పోలింగ్ బూత్ లో విధులు నిర్వహించారు. కానీ నెలలు గడుస్తున్న ఇప్పటికి సంబందించిన అధికారులు మాత్రం డబ్బులు చెల్లించలేదు. దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ. చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆశాలకు ప్రభుత్వం చెల్లించే రెమ్యూనేషన్ డబ్బులు మాత్రం ఇంకా చెల్లించకపోవడం సరైంది కాదు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి గత అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశలందరికి డబ్బులు ఇచ్చే విదంగా చర్యలు తీసుకోగలరు. ఈ కార్యక్రమంలో అమల, పద్మ, బయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ లో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**చెన్నూర్,మే 16. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండల కేంద్రంలో బీఅర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు చెన్నూర్ మాజీ శాసన సభ్యులు,మంచిర్యాల జిల్లా బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ ఆదేశానుసారం, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో,రైతులకు అండగా ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ,వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోమారు వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరు సిగ్గుచేటు చర్య అని అన్నారు.రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా చెన్నూరు నియోజక వర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన చెన్నూరు పట్టణ నాయకులు, చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండల నాయకులు, మహిళలు,కార్యకర్తలు.పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధరపై రూ.500 బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని వారు డిమాండ్ చేశారు.



# సిపిఐ పార్టీలో చేరిన కౌన్సిలర్ ధర్మరాజు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 16(క్విక్ టుడే) :** కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో మున్సిపల్ పరిధిలోని 31 వార్డు కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు గురువారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ కూనమనేని సాంబశివరావు ఆధ్వర్యంలో నడుస్తున్న పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై కార్మిక కర్షకులకు అండదండగా ఉండే సిపిఐ పార్టీలో చేరడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. కొత్తగూడెం నియోజవర్గ అభివృద్ధి కోసం శాసన సభ్యులు చేస్తున్న కృషికి ఆయనకు తోడుగా నిలవలనే ఉద్దేశ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారధ్యంలో తాను చేరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మరికొందరు సిపిఐ పార్టీలో చేరడంతో వారిని సాదరంగా పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించానారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, వంగా వెంకట్, సిపిఐ వార్డు కౌన్సిలర్స్ కంచర్ల జామలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ వెంకటేశ్వర్లు, యూసుఫ్, చారి, పిడుగు శ్రీనివాస్, విజయ్, దుర్గ, నాయకులు గెద్దడ నగేష్, వాసిరెడ్డి మురళి, దుర్గరాశి వెంకన్న, ప్రభాకర్, అజీజ్, ఈశ్వర్, ఎరకాల రామారావ్, నేరేళ్ళ రమేష్, గుత్తులు శ్రీనివాస్, ముడేద్దుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించిన శ్రీ లక్ష్మి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 16(క్విక్ టుడే) :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించిన శ్రీ లక్ష్మి ప్రసన్న ఫెర్టిలైజర్ సీడ్స్ వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ ను రద్దు చేసి అమాయక రైతులను మోసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రైతులతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ పాల్వంచ మండల పరిధిలోని కోడిపుంజులవాగు గ్రామానికి చెందిన సుమారు నలభై మంది రైతులకు పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మి ప్రసన్న ఫెర్టిలైజర్ సీడ్స్ యజమాని వద్ద రబీ సాగుకు డిసెంబర్ నెలలో విత్తనాలు కొనుగులు చేశారని షాప్ యజమాని 40 బస్తాలకు పైగా వరి పండుతాయని చెప్పి విక్రయించడని పంట చేతికి వచ్చేసరికి 15 బస్తాలు కూడా చేతికి రాలేదని విషయాన్ని యజమాని దృష్టికి రైతులు తీసుకొని వెళ్ళగా సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించి నష్టపరిహారం అందజేస్తామని మాయమాటలు చెప్పి నెలలు గడుస్తున్న నేటికీ నష్టపరిహారం అందజేయాలేదని తెలిపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి అమాయక గిరిజన రైతులను మోసం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేజవాత్ సాద్ తేజావాత్ మంగా అజ్మీరా కృష్ణ భూక్యాబాలు అంగోత్ మోతీలాల్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# దివంగతమూర్తుల కుటుంబాలను పరామర్శ

## సినీ గేయ రచయిత, గాయకులు మద్దెల శివకుమార్ మిత్ర బృందం





**భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో మే 16 (క్విక్ టుడే) :** దివికేగిన దివ్యమూర్తుల కుటుంబాలను గురువారం భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సినీ గేయ రచయిత, గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మిత్ర బృందం పరామర్శించి ఓదార్చారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి స్వర్గీయ కోరం పుల్లయ్య దశదిన కర్మకు హాజరై పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రముఖ న్యాయవాది వేమరాజు కోటం రాజు మాతృమూర్తి స్వర్గీయ వేమరాజు రాధమ్మ దశదినకర్మకు హాజరై రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంతేకాకుండా కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ బస్తి ఏరియాలో నివాసం ఉంటున్న సీనియర్ కరాటే మాస్టర్ జర్నలిస్ట్ సదానందం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతికి మద్దెల బృందం సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు శాసనసభ్యులు కోరం కనకయ్య అపరబాలు అల్లి శంకర్ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్ భారతరత్నఅంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్ సంఘ రాష్ట్ర మైనారిటీ నాయకులు తోత సల్మాన్ ఖాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇనగాల మొగిలి సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ బీసీ నాయకులు చిప్పారాంప్రసాద్ శ్రీను రమేష్ నరేందర్ దివంగతమూర్తుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నోటిఫికేషన్ లో పోస్టులను పెంచాలి

## విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 16(క్విక్ టుడే):** సింగరేణి ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లో పోస్టులను పెంచి నిరుద్యోగ సమస్యను తీర్చాలని లేకుంటే సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని సింగరేణి యాజమాన్యాన్ని ఆ సంఘం నేత కోటా శివశంకర్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాలలో పనిచేయడానికి కావలసిన కార్మికుల కోసం ఎగ్జిక్యూటివ్ నాన్ ఎగ్జిక్యూటివ్ రంగాలలో ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆ నోటిఫికేషన్ హైకోర్టు తీర్పు ప్రకారం ఎక్స్టర్నల్ పోస్టులు చాలా తక్కువగా ఉన్నాయని వెంటనే పోస్టులను పెంచాలని లేకపోతే నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున సింగరేణి హెడ్ ఆఫీస్ ను ముట్టడిస్తామని తెలిపారు.తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేస్తుందని వెంటనే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ని మార్పులు చేసి సింగరేణి యాజమాన్యం పెంచిన పోస్టులతో కొత్త నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి యువజన సంఘాలను వివిధ ప్రజాసంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని నిరుద్యోగుల సమస్యను తీర్చాలని సింగరేణిలో ఖాళీల ఉద్యోగాల సంఖ్యను పెంచాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరడం జరుగుతుందని కోటా శివశంకర్ తెలిపారు.

# అనుమతులు లేని వెంచర్లపై చర్యలేవి?


- గుట్టుగా ప్లాట్ల అమ్మకాలు
- వాటికి ఇంటి నెంబర్లు వచ్చేనా..
- గిరిజనేతర్లను బురిడీ కొట్టిస్తున్న వైనం
- పట్టించుకుని చుంచుపల్లి మండల పరిషత్ అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 15 (క్విక్ టుడే) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న చుంచుపల్లి మండల కేంద్రంలో విచ్చలవిడిగా అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. చుంచుపల్లి మండల కేంద్రం పూర్తిగా 1/70 ఏరియా అయినప్పటికీ ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. పంట పొలాలను ప్లాట్లుగా తయారుచేసి గిరిజనేతరులకు అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో కొనుగోలు చేసిన ఫ్లాట్లదారులకు ఇంటి నెంబర్లు వస్తాయా రావా అనేది కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఒక తెల్ల కాగితం మీద ప్లాట్ల బాక్సులను చూపించి అమాయక ప్రజలకు లక్షల రూపాయలకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్న దారుణ దుస్థితి చుంచుపల్లి మండల కేంద్రంలో నెలకొంది. ఇంత జరుగుతున్న మండల పరిషత్ అధికారులు పట్టించుకోవడం పట్ల పలు అనుమానాలకు భావిస్తుందని కొంతమంది బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.

**కిన్నెర స్టీల్ ఏరియాలో కొత్తగా వెంచర్...** చుంచుపల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీ వెంకటేశ్వర కాలనీ గ్రామ పంచాయతీ మధ్యలో ఇటీవల కొత్తగా వెంచర్ మొదలైంది. దీనికి ఎలాంటి అనుమతులు లేవని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు. ఈ వెంచర్ పై కొందరు ఫిర్యాదు చేస్తే ఆ ప్రాంతంలో హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు చేసినప్పటికీ దానిని తొలగించిన దుర్మార్గులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించడం సిగ్గుచేటు అని ప్రజా సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త బానోత్ హరి నాయక్ డిమాండ్ చేశారు.

# ఐటీఐలో దరఖాస్తులకు ఆహ్వానం



**పినపాక, మే 16, క్విక్ టుడే న్యూస్**

: మణుగూరు మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ ఐటీఐ లలో 2024-25 సంవత్సరం ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, టర్నర్, మీషీయనిస్ట్, కోపా, డి.యం. సివిల్, ఎలక్ట్రానిక్, మెకానిక్, డి.యం. మెకానిక్, ఇన్స్టుమెంట్ మెకానిక్, డ్రస్స్ మెకింగ్, ఫ్లంబర్, మెకానిక్- డీజిల్, వైర్మన్ ట్రేడ్ ల లో ప్రవేశం కోసం అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోడానికి వెబ్ సైట్ http://iti.telang ana.gov.in 2 2.15-05-2024. వచ్చేనెల10-06-2024 వరకు దరఖాస్తు చేసుకోవల్సిందిగా మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు.అదే విధంగా10 వ తరగతి /8 వ తరగతి ఉత్తీర్ణులిన అభ్యర్థిని, అభ్యర్థులు కూడా ఐ.టీ.ఐ. కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి 1-08-2024 నాటికి 14 సం: నిండిన వారు అర్హులు, ఆపై ఏ వయసు వారైనా దరఖాస్తున చేసుకోడానికి అర్హులుగా పేర్కొన్నారు.

నోట్ : అడ్మిషన్ ప్రయోజనాల కోసం ట్రైనీలు తప్పనిసరిగా ప్రత్యేకమైన మొబైల్ నంబర్, ఈ మెయిల్ ఐడి, ఆధర్ కార్డు చిరునామాను కలిగిఉండాలి ప్రతి ట్రైనీ వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ కు లింక్ చేయబడిన వినియోగదారు ఖాతాను స్వీకరిస్తారనీ అన్నారు. నమోదిత మొబైల్ నంబర్, ఇమెయిల్ చిరునామా కోర్సు వ్యవధిలో ఏ విధంగానూ సవరణలు అనుమతించబడవు. ట్రైనీ వెరిఫికేషన్ కోసం ట్రైనీలు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ను మాత్రమే ఉపయోగించాలనీ కోరారు. వేరొక మొబైల్ నెంబర్ ఉపయోగించడం వల్ల ఐటిఐ విద్యార్థి, అడ్మిషన్ ను తిరస్కరస్కరించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కేవైసీ కోసం ఇతరుల ఆధార్ నంబర్లను ఉపయోగించగూడదనీ. తమ ఒరిజినల్ సర్టిఫికేట్ లను స్కాన్ చేసి వాటిని పైన చూపించిన విధంగా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయవలసి ఉంటుందని అన్నారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థిని, విద్యార్థులు http://iti.telangana.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ కోరారు.

# తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించండి



**పినపాక మే 16, క్విక్ టుడే న్యూస్ :** వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇన్చార్జి సత్యనారాయణ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గోడిశాల రామనాధంకు గ్రాడ్యుయేట్ వోటర్ల జాబితాను అందజేశారు. రామనాధం మాట్లాడుతూ మే 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను, మండలంలోని 823 మంది గ్రాడ్యుయేట్ వోటర్లు నూరు శాతం ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బొడ్డు ఏసుబాబు, ఉడుముల లక్ష్మీరెడ్డి, చిటికెన దొరబాబు, బోడ లక్ష్మణ్ రావ్, పాండ్రుమీసు నాగేశ్వరావులు పాల్గొన్నారు.

# రైతులకు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలి

## మణుగూరు మండల జడ్పిటిసి పోషం నరసింహారావు



**పినపాక మే 16, క్విక్ టుడే న్యూస్ :** అరు గాలం కష్టించిన రైతులకు పండించిన పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తానన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చెల్లించాలని మణుగూరు మండల జడ్పిటిసి పోషం నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై మణుగూరు ఎమ్మార్వో రాఘవరెడ్డికి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమావేశంలో రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా పండించిన పంటకు 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోతే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగేశ్వరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు ఏనుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఖాతాల్లోనగదు జమ

## డిబిటి పథకాల కింద నిధులు విడుదల

**అమరావతి,మే16:**ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ముందు రాజకీయ దుమారానికి కారణమైన డీబీటీ పథకాల నిధుల విడుదల ప్రారంభమైంది. దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ప్రభుత్వం ఇచ్చింది. బుధవారం నుంచి నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు పేర్కొంది. బుధవారం ఒక్కరోజే లబ్దిదారుల ఖాతాలో నిధులు జమ చేశామని ప్రభుత్వం వెల్లడించింది. ఆసరా పథకం కింద 1480 కోట్ల రూపాయలు విద్యాదీవెన కింద 502 కోట్లు విడుదల చేశారు. అన్ని పథకాలకు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రెండు మూడు రోజుల్లో అన్ని పథకాలకు నిధుల విడుదల పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. జనవరి నుంచి వివిధ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం పోలింగ్‌కు రెండు రోజుల ముందు విడుదల చేయాలని ప్రయత్నించింది. దీనిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పింది. ఇలా నిధులు విడుదల చేస్తే కచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడిందని పేర్కొంది. ఈ వివాదం కోర్టు వరకు వెళ్లింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై వైసీపీ సానుభూతిపరులు, పథకాల లబ్దిదారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ
చేపట్టిన హైకోర్టు ఒక్కరోజు సమయం ఇచ్చి లబ్దిదారుల ఖాతాల్లో నగదు వేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా ప్రచార ఆర్భాటాలు లేకుండా సైలెంట్‌గా పక్రియ పూర్తి చేయాలని తెలిపింది. నాయకులు కూడా దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని ఆదేశించింది. దీనిపై కూడా ఎన్నికల సంఘం అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఇన్ని రోజుల నుంచి ఇవ్వకుండా ఇప్పుడే ఇవ్వడానికి కారణాలు చెప్పాలని, అసలు అంత డబ్బులు ఇప్పుడు ఎక్కడ సర్దుబాటు చేస్తున్నారని ప్రశ్నించింది.

# సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

## ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ ని కలిసిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి

**పినపాక మే 16, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు ఏరియా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు గురువారం నాడు ఏరియా డీజీఎం



పర్సనల్ ఎస్ రమేష్ ని కలిసి సమస్యలు వివరించామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, క్వార్టర్స్ ఇతర సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరడంతో యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతో ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి, డీజీఎం పర్సనల్ రమేష్ కి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు పొన్నగంటి అంకుష్ , జమ్మిడి మల్లేష్ , మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు శనిగరపు కుమారస్వామి, సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కాజీపేట కృష్ణ, సభ్యులు నాగరాజు , ప్రమోద్ , అశోక్, శ్రీనివాస్ , సారధి బాబు, జనార్దన్ పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ వ్యవహారం

## మెడికల్ అధికారిపై సర్వత్రా ఆగ్రహం

## - కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ - కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన పోలీసులు

**కామారెడ్డి,మే16:** మహిళ మెడికల్ ఆఫీసర్లను కామారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ లైంగిక వేధింపుల ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వస్తున్నాయి. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ క్రమంలో డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్ పై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా మెడికల్ ఆఫీసర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద 7 కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. తమను ఏడాదిన్నర కాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు ఫిర్యాదులో మహిళ మెడికల్ ఆఫీసర్లు పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్‌ను దేవునిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కామారెడ్డి డీఎంహెచ్ఓ లక్ష్మణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాది కాలంగా తమను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడంటూ మహిళ మెడికల్ ఆఫీసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర వైద్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు.
వివాదాస్పద వ్యాఖ్యలు, వేధింపుల ఘటనపై డీఎంహెచ్ఓపై ఉన్నతాధికారులు సైతం ఫైర్ అయ్యారు. లైంగిక వేధింపుల ఘటనపై డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ అడిషనల్ డైరక్టర్ అమర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ విచారణలో తమను లైంగికంగా వేధింపులకు గురి చేశారని 10 మందికి పైగా మహిళా మెడికల్ ఆఫీసర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీనునాయక్‌ను బుధవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లక్ష్మణ్ సింగ్, శ్రీనునాయక్‌పై తాజాగా మరికొందరు పీహెచ్‌సీల మహిళా మెడికల్ ఆఫీసర్లు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు అధికారులపై 354, 354 డీ, 509 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, సూపరింటెండెంట్ శ్రీనునాయక్ తనిఖీల పేరిట వస్తూ తమను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ జిల్లాలోని పలు పీహెచ్‌సీలకు చెందిన 21 మంది మహిళా మెడికల్ ఆఫీసర్లు 10 రోజుల కింద వైద్యారోగ్య శాఖకు ఫిర్యాదు చేశారు. 'పీహెచ్‌సీకి వచ్చినప్పుడు డీఎంహెచ్‌వో పక్కన కూర్చొమనేవారు.. కూర్చోకపోతే పనిలో లోపాలు వెతికి వేధించేవారు. ఫోన్ చేసి మరీ సంసారం జీవితం ఎలా సాగుతుందంటూ అభ్యంతరకరంగా మాట్లాడేవారు' అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడీహెచ్ అమర్‌సింగ్ నాయక్ బుధవారం కామారెడ్డి డీఎంహెచ్‌వో కార్యాలయంలో విచారణ చేపట్టారు.

ఇరు వర్గాలను పిలిపించి.. వారితో మాట్లాడారు. విషయం తెలిసి స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అక్కడికి చేరుకోగా.. వేధింపుల విషయాన్ని పలువురు మహిళా ఉద్యోగులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా విచారణ జరుగుతోందని ఎమ్మెల్యే తప్పుబట్టారు. బాధిత మహిళా ఉద్యోగులతో పాటు మరికొందరు అధికారులూ ఇక్కడికి రావాలన్నారు. డీఎంహెచ్‌వో, సూపరింటెండెంట్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా వీరు ఉద్యోగాల నియామకాలు, డిప్యుటేషన్ల విషయంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఏడీహెచ్ అమర్‌సింగ్.. డీఎంహెచ్‌వోతో పాటు ఇతర ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని రికార్డు చేశానని, విచారణ నివేదికలో వాటిని పొందుపర్చి.. ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## పార్టీ కోసం పరితపించే నాయకులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శివకుమార్**



**రాజాపూర్ మే 16:** పార్టీ కోసం పరితపిస్తూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివకుమార్ అన్నారు. గురువారం ఈ మేరకు హైదరాబాదులోని ఓ హోటల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లతో సమావేశమైనట్టు శివ కుమార్ తెలిపారు. పార్టీ కోసం పరితపించే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారని శివకుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీని భుజాలపై వేసుకుని కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను గుర్తిస్తామని అలాగే రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కూడా పార్టీ మద్దతుతో బరిలో ఉండే అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు ఈ సందర్భంగా శివకుమార్ పేర్కొన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

**సద్వినియోగం చేసుకోవాలని సూచించిన మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి**



**బాలానగర్ 16 :** తొలకరి వర్షముల తర్వాత వెంటనే వితుకొనే పచ్చిరొట్ట విత్తనాలైనటు వంటి జనుమును సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని, అవసరమైన అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ రెడ్డి సూచించారు. గురు వారం నుండి ఏ ఆర్ ఎస్ కే -2 దుకాణము నందు రైతులకు 65 శాతం రాయితీ పై అందు బాటులో ఉంటాయని తెలిపారు. విత్తన సంచి పరిమాణం 40 కిలోలకు రైతు చెల్లించవలసిన ధర 1448 రూపాయలని పేర్కొన్నారు. ఈ విత్తనాలు సాగుచేసి నెలలో కలియదున్నటం వలన భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి తద్వారా సేంద్రియ కార్బణము పెంచుట ద్వార నేల సారవంతమగుటకు దోహద పడుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.

## స్వేచ్ఛ, సమానత్వాలకు దూరంగా 'థర్డ్ జెండర్' వర్గాలు

**(17 మే 'అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం' సందర్భంగా)**

'ఇంటర్నేషనల్ లెస్బియన్ అండ్ గే అసోసియేషన్ (ఐయల్‌జిఏ)'తో పాటు 'ఇంటర్నేషనల్ గే అండ్ లెస్బియన్ హూమన్ రైట్స్ కమీషన్' సంయుక్తంగా 17 మే 2005న ప్రారంభించిన 'అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం' సందర్భంగా ట్రాన్స్‌జెండర్ (లింగ మార్పిడి) వర్గ పౌరులు ఎదుర్కొంటున్న వివక్ష, చిన్న చూపు, నిరాదరణ, ఎగతాళికి గురి కావడం, పరుష మాటలను ప్రయోగించడం, భౌతిక దాడులు చేయడం, హింసాత్మక పోకడలకు వ్యతిరేకంగా లోతైన అవగాహన కల్పించుట జరుగుతోంది. 17 మే 1990న ఐరాస, డబ్ల్యూహెచ్‌ఓ నిర్ణయం ప్రకారం హోమోసెక్సువాలిటీ (స్వలింగ సంపర్కం) అనేది మానసిక రుగ్మత కాదని తీర్మానించడానికి గుర్తుగా 17 మే రోజును ఈ దినం పాటించుట జరుగుతున్నది. ఫ్రాన్స్ లాంటి దేశాలు ఏక-లింగ లైంగిక సంపర్క వ్యక్తుల (సేమ్ సెక్స్) మధ్య వివాహాలను కూడా అనుమతించడం జరిగింది. హోమోఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్‌ఫోబియా వర్గ ప్రజల సమస్యల్ని అర్థం చేసుకొని, వారి మానవ హక్కులకు విఘాతం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఈ వేదిక కల్పిస్తున్నది. లెస్బియన్, గే, బయోసెక్సువల్, ట్రాన్స్‌జెండర్లు (యల్‌జిబిటి) స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించలేక పోతున్నారని, వీరిని నేరస్థులుగా చూసే దేశాలు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి.

**సమాజానికి దూరంగా యల్‌జిబిటీ వర్గాలు:**

యల్‌జిబిటి వర్గ ప్రజలు సభ్య సమాజానికి దూరంగా, పలు మానసిక సమస్యలతో సతమతం అవుతూ, అనునిత్యం భయం భయంగా బతుకుతున్నారని, దీనినే హోమోఫోబియా అంటారని తెలుసుకోవాలి. లెస్బిఫోబియా, గేఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్‌ఫోబియా లాంటివి అన్నీ హోమోఫోబియా పరిధిలోకి వస్తాయని అర్థం చేసుకోవాలి. యల్‌జిబిటి వర్గానికి చెందిన ప్రజల్ని ఆదరించడం, పరుషంగా మాట్లాడక పోవడం, సున్నితంగా ప్రవర్తించడం, సాధారణ జన జీవన స్రవంతిలో కలుపుకోవడం, వారి హక్కుల్ని కాపాడటం, వారితో స్నేహితుల్లా మెలగడం, వారికి అన్ని వసతులు కల్పించడం, సాధారణ మనుషులుగా చూడడం, సంఘీభావాన్ని తెలియచేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టాలి. అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం - 2024 నినాదంగా 'ఎవ్వరినా నిర్లక్ష్యం చేయవద్దు : అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం' అనే అంశాన్ని తీసుకున్నారు. హోమోఫోబియాకు లోనైన ప్రజల్లో మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కూడా రావచ్చని మనందరం గమనించి వారి మానవ హక్కులను గౌరవించాలి.

**ఇండియాలో థర్డ్ జెండర్ భావన అధికం:**

ఇండియాలో 2.5 మిలియన్ల యల్‌జిబిటి వర్గ ప్రజలు ఉన్నారని, అనేకులు బయటకు చెప్పడానికి భయపడుతూ, హోమోఫోబియాకు లోనవుతున్నారని తెలుస్తున్నది. భారత సమాజంలో 'థర్డ్ జెండర్' భావన విస్తృతంగా వినియోగించుట జరుగుతుంది. 2017లో సుప్రీమ్ కోర్టు యల్‌జిబిటి వర్గాన్ని గుర్తించడం, 2018లో 'గే సెక్స్'ను చట్టబద్దం చేయడం, స్వతంత్ర భావనలను వ్యక్తం చేయడానికి అనుమతిని ఇచ్చింది. భారత యల్‌జిబిటి వర్గం మానసిక, భౌతిక, భావోద్వేగ, ఆర్థిక వివక్షకు గురికావడమే కాకుండా కుటుంబ ఆదరణ, పోలీసుల రక్షణ కూడా కోల్పోవడం విచారకరం. కౌమార దశలోని యువతకు నిర్వహిస్తున్న 'సాథియా' విద్యా పథకంలో భాగంగా స్వలింగ సంపర్కం గూర్చి కూడా భోధించడం జరుగుతోంది. యల్‌జిబిటి సమూహాలు హింస, నిరుద్యోగం, వివక్ష, కుటుంబం వెలివేయడం, పాఠశాలల్లో వేదింపులు, సమాజ చిన్న చూపు లాంటి అసంఖ్యాక సమస్యలతో హోమోఫోబియాకు గురికావడం అనాదిగా జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో యల్‌జిబిటి జనులు నిరక్షరాస్యత, పేదరికం, మానసిక శారీరక అనారోగ్యం, శ్రమ దోపిడి, హక్కుల తరిగి పోవడం, హింసాత్మక దాడులు పెరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. హోమోఫోబియా ఉచ్చులో చిక్కి మనిషిలా గుర్తించబడని దుస్థితిలో దుర్భర బతుకులు ఈడ్చుతున్న యల్‌జిబిటి వర్గాల ప్రజలను చులకనగా చూడకుండా సాటి మనుషులుగా ఆదరిస్తూ మానవత్వాన్ని ప్రదర్శిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# చేతి పంపు నీకు వందనం
# డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్

**హైదరాబాద్, మే16,**

భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటి పోతున్నాయి. వర్షం కురిసినా భూలోకి ఇంకే పరిస్థితి లేదు వర్దలుగా పారి మురుగుతో కలిసి మరుగున పడిపోతుంది. మనకు ఉపయోగం కావాలంటే ఇంకుడు గుంతలు నిర్మించాలి. వాన నీటిని భూమిలోకి ఎంకించాలి. ఎంతో కాలం సేవలు అందించిన చేతి పంపులు నేడు కనుమరుగయ్యాయి ఒకప్పుడు కుంటలు చెరువులలో నీటిని త్రాగునీటిగా వాడేవారు. అవి కలుషితమవుతుండటంతో చేదబావులను ఇంటి పెరడులలో గ్రామ కూడలిలో నిర్మించుకోవడం జరిగింది. చేద బావులు ఎంతో కాలం సేవలందించాయి. భూగర్భ జలాలు అడుగంటటంతో చేద బావుల్లో నీరు చేతాడుకు బొక్కెనకు అందనంత లోతులోకి వెళ్ళాయి. పాతాళంలోంచి నీటిని తాడుతో తోడటం కష్టతరమైంది. ఆ తరుణంలో సులభతరం చేసేందుకు బోర్వెల్ వేసి దానికి చేతి పంపును ఏర్పాటు చేశారు. ఆ చేతిపంపు నిరంతరాయంగా వస్తూ ఉండేది. కరెంట్ తో పని లేకుండా ఎనీటైమ్ వాటర్ అన్నట్లుండేది. క్రమేనా చేతిపంపులు భూగర్భ జలాలు అడుగంటి పోవటం వల్ల వాటిని ఉపయోగించడం కష్టమయ్యింది అదే తరహాలో ఎలక్ట్రిక్ మోటర్ ను అమర్చి నీటిని తోడే ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నం మానవాళికి ఎంతో శ్రమను తగ్గించింది. కానీ అది విద్యుత్తు ఉంటేనే పనిచేస్తుంది. అలా ఇంటింటికో బోర్వెల్ ను వేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తడంతో స్టోరేజ్ కోసం ట్యాంకులను నిర్మించారు. కరెంటు లేకపోయినా సప్లై చేయవచ్చని ఉద్దేశంతో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు. ఏది ఏమైనా భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి సారి జల సమస్య కు పరిష్కారం దొరికినట్లే దొరికి మరల ఆందోళనకు గురిచేస్తుంది. ఇందుకు కారణం భూగర్భ జలాలు అడగండి పోతుందటమే భూగర్భ జలాల పెంపు కోసం ఏ ఒక్కరు ప్రయత్నించకపోవడం ప్రతిచోట భవనాలు రోడ్లు



వాకిళ్ళు అన్ని కూడా కాంక్రీట్ వనాలుగా మార్చేస్తున్నాము, చెట్లను నరికేస్తున్నాము. నరికినంత మొత్తంలో చెట్లను పెంచలేకపోతున్నాం తద్వారా వాతావరణం వేడెక్కుతుంది. నీటి యొక్క అవసరత పెరిగిపోతుంది చాలా వరకు నీరు వృధా



అవుతుంది. కొన్ని వందల కిలోమీటర్ల నుండి పైపులైన్ల ద్వారా నీటిని సేకరించి వేల కిలోమీటర్లు పైపులైన్ల ద్వారా సేకరించి వ్యక్తిగత గృహాలకు పంపిణీ చేయడం ఎంతో నైపుణ్యంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం అవి లీకేజీలు అదేవిధంగా వాటికి సరైన నల్లాలను బిగించుకోవడం అవసరం. నీరు వస్తున్నప్పుడు ఫ్లోర్ కడగటం, వాహనాలు కడగటం వృధాగా పోనీయటం వంటివి సర్వసాధారణంగా జరుగుతున్నాయి. కానీ అప్పుడప్పుడు కురిసే వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే ప్రయత్నం ఎవరు చేయడం లేదు. ప్రతి వర్షపు నీటి చుక్కని భూమిలోకి ఇంకించగలిగితే భూగర్భ జలాలు పెరిగి నీటికి సమస్యలు రావు కావున జల సంరక్షణ బాధ్యతగా భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సురేందర్ తిరువాయిపాటి ఒక ప్రకటనలో చేతి పంపు పని తీరును గుర్తు చేశారు.

## 'ఎయిడ్స్' రహిత సమాజ నిర్మాణానికి
# టీకాయే మార్గం...!

**(18 మే 'ప్రపంచ ఏయిడ్స్ వ్యాక్సీన్ అవగాహన దినం' సందర్భంగా)**

విశ్వసమాజాన్ని వణికిస్తున్న ముఖ్య ప్రాణాంతక వ్యాధుల్లో హెచ్‌ఐవి-ఏయిడ్స్, ఎబోలా, క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైనవి ముందు వరుసలో ఉన్నాయి. 'హూమన్ ఇమ్యునో వైరస్ (హెచ్‌ఐవి)' సోకడం ద్వారా వ్యాపించే వ్యాధిని 'అర్జిత వ్యాధి నిరోధశక్తి లోప కారణ బహువ్యాధి లక్షణం (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిసియెన్సీ సింద్రోమ్) లేదా ఏయిడ్స్' అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 39 మిలియన్లు, ఇండియాలో 2.3 మిలియన్ల హెచ్‌ఐవి-ఏయిడ్స్ సోకిన బాధితులు ఉన్నారని, 2019లోనే 1.7 మిలియన్ల మందికి సోకిందని గణాంకాలు తెలుపుతున్నాయి. నేటికీ ఏయిడ్స్‌ను శాశ్వతంగా కట్టడి చేయగల ఎలాంటి టీకా మందు అందుబాటులో లేనప్పటికీ వైద్య ఆరోగ్య, శాస్త్రసాంకేతిక సమాజం ఏయిడ్స్ టీకాను రూపొందించే క్రమంలో తీవ్ర పరిశోధనల్లో మునిగి ఉంది. ఏయిడ్స్ వ్యాధి, హెచ్‌ఐవి నివారణ పట్ల సంపూర్ణ అవగాహన, ఏయిడ్స్ రోగులకు చేయూత నిచ్చే సేవామూర్తులను అభినందించడంతో పాటు వ్యాక్సీన్ రూపొందించే శాస్త్రజ్ఞుల ప్రయత్నాల పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా 18 మే రోజున 'ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

**హెచ్‌ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే:**

18 మే 1997 రోజున అమెరికాలోని మోర్గాన్ స్టేట్ యూనివర్సిటీ సమావేశంలో పాల్గొన్న నాటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ మాట్లాడుతూ, ఏయిడ్స్ వ్యాధిని రూపుమాపగల వ్యాక్సీన్‌ను రూపొందించాలని శాస్త్రజ్ఞులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సమాజం 18 మే 1998 రోజు నుంచి ప్రతి ఏటా "ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం" జరుపుకోవడం ప్రారంభించారు. అరక్షిత అక్రమ లైంగిక సంబంధాలు, రోగి రక్తం ఆరోగ్యవంతుల రక్తంలో కలవడం, తల్లి నుంచి శిశువుకు హెచ్‌ఐవి సోకే ప్రమాదం ఉందని మనకు తెలుసు. ఏయిడ్స్‌ను పూర్తి స్థాయిలో నిలువరించగల ఔషధాలు నేటికీ అందుబాటులో లేవు. హెచ్‌ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే అని ప్రపంచ మానవాళి నమ్ముతున్నది. ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం వేదికగా స్వచ్ఛంధ కార్యకర్తలు, సంఘ సేవకులు, ఆరోగ్య సిబ్బంది, టీకా రూపొందించే యజ్ఞంలో అవిశ్రాంత కృషి చేస్తున్న శాస్త్రసాంకేతిక నిపుణులను గుర్తించి, కృతజ్ఞతలను తెలియజేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో సురక్షిత, ప్రభావశీల హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి వస్తోందని పరిశోధనా ఫలితాలు తెలియజేస్తున్నాయి.

**హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా పరిశోధనల్లో పురోగతి:**

హెచ్‌ఐవి వైరస్ అతి వేగంగా పరివర్తనం చెందే స్వభావం కలిగి ఉన్న కారణంగా టీకా మందు అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫిబ్రవరి 2021లో న్యూయార్క్ 'ఐఏవిఐ - స్క్రిప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్' చేస్తున్న పరిశోధనల్లో ఏయిడ్స్ వ్యాక్సీన్ రూపొందించే ప్రయత్నాలలో కొంత పురోగతి సాధించడం సంతోషించదగిన పరిణామం. కరోనా వైరస్‌కు టీకా రూపొందించిన మోడెర్నా - ఫైజర్ కంపెనీలు వ్యాక్సీన్ కోసం ఎంచుకున్న యం-ఆర్‌యన్‌ఏ ప్రక్రియను అనుసరించి హెచ్చుఐవి-ఏయిడ్స్ టీకాను రూపొందించే పరిశోధనలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలుస్తున్నది. ఈ పద్ధతిలో హెచ్‌ఐవి టీకా రూపొందితే, ఇదే పద్ధతిలో డెంగ్యూ, ఇన్‌ఫ్లుయెంజా, జికా, హెపటైటిస్-సి, మలేరియా లాంటి వ్యాధుల కట్టడికి కూడా టీకాలను రూపొందించడానికి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌ఐవి-ఏయిడ్స్ మ్యుటేటింగ్ టీకాలతో యాంటీబాడీలను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన రోగనిరోధక కణాల తయారీని ఉత్తేజ పరిచడంలో 'జర్మ్‌లైన్ టార్గెటింగ్' ప్రక్రియలో సఫలీకృతం కావడం విశేషం. ఈ పరిశోధనల్లో తొలి దశ క్లినికల్ ట్రయల్స్-1లో 48 మంది పాల్గొనగా, అందులో 47 మందికి ఆశించిన ఫలితాలు కనిపించాయని, ఇదే క్రమంలో ఫేజ్ ఫైనల్ ట్రయల్స్ సత్ఫలితాలను ఇచ్చిన యెడల హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా రావడానికి మరెంతో సమయం పట్టదని తెలుస్తున్నది. హెచ్‌ఐవి-ఏయిడ్స్ టీకా మందు తయారీ మహాయజ్ఞంలో శాస్త్రజ్ఞులు విజయవంతం కావాలని, ఏయిడ్స్ రహిత ప్రపంచ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం కలిగిన 'ఐఏవిఐ-స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుదాం. హెచ్‌ఐవి-ఏయిడ్స్ గూర్చి తెలుసుకుందాం, వైరస్ వ్యాప్తిని అరికడదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## "సైలెంట్ కిల్లర్"గా మారుతున్న హైపర్ టెన్షన్..!

**(17 మే 'ప్రపంచ రక్తపోటు దినం' సందర్భంగా)ల**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.13 బిలియన్లకు పైగా ప్రజలు అధిక రక్త పోటు (హైపర్‌టెన్షన్ లేదా బ్లడ్ ప్రెజర్) రుగ్మతతో బాధ పడుతున్నారని గమనించిన 'వరల్డ్ హైపర్‌టెన్షన్ లీగ్' చొరవతో 2005లో ప్రారంభమై ప్రతి ఏటా 17 మే రోజున 'ప్రపంచ రక్త పోటు దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రపంచ రక్త పోటు దినం - 2024 వేదికగా 'రక్త పోటును కొలుచుకో, నియంత్రించు, దీర్ఘకాలం జీవించు' అనే నినాదాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయాలి. రక్త పోటు పెరగడానికి గల కారణాలు, నియంత్రణకు మార్గాలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించడానికి ఈ వేదికలను ఉపయోగిస్తారు.

**అల్పాదాయ దేశాల్లో సమస్య ఎక్కువ:**

విశ్వవ్యాప్తంగా మూడింట రెండు వంతుల అల్ప, మధ్యస్థ ఆదాయ దేశాల ప్రజలు రక్త పోటుతో సతమతం అవుతున్నారు. దాదాపు 10 శాతం ప్రజలు బిపీ సమస్యతో బాధ పడుతున్నారని, 2025 నాటికి 25 శాతం ప్రజలకు బిపీ తగ్గించే/నియంత్రించే ప్రయత్నాలు చేస్తున్నామని ఐరాస అంటున్నది. ప్రపంచ బిపీ దినం సందర్భంగా ఉచిత రక్త పోటు నిర్ధారణ పరీక్షలు చేస్తూ, ఈ రుగ్మత పట్ల అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలి. సాధారణంగా 140/90 వరకు బిపీ ఉన్నపుడు నియంత్రించ వచ్చు. ఆరోగ్యవంతుల బిపి 120/80 ఉండాలని మనకు తెలుసు. రక్త పోటు అధికమైనపుడు తీవ్ర గుండె సమస్యలతో కూడిన అనారోగ్యాలు కలుగుతాయి. ప్రపంచ మరణాల్లో 12.8 శాతం బిపీ సంబంధ సమస్యలతో జరిగినవే అని తేలింది.

**రక్త పోటు దుష్ప్రభావాలు:**

ప్రపంచ రక్త పోటు దినం అవగాహన వేదికలు జనాలను భయపెట్టి, మానసిక ఒత్తిడి పెంచేవి కాదని, ఈ రోజున బిపీ సమస్యకు సంబంధించిన లోతైన విషయ పరిజ్ఞానం అందించడం జరుగుతుందని నమ్మాలి. బిపీని నిర్లక్ష్యం చేసినపుడు గుండె పోటు, కిడ్నీ సమస్యలు, హార్ట్ ఫేయుల్యూర్, చూపు మందగించడం, స్ట్రోక్‌లు లాంటి ప్రాణాపాయ స్థితులు కూడా రావచ్చని తెలుసుకోవాలి. నేడు భారతదేశంలో మూడింట ఒక వంతు ప్రజలకు బిపీ సమస్య ఉందని, పురుషుల కన్న మహిళల్లో అధికంగా ఉండడం గమనించారు. పట్టణ ప్రజల్లో 40 శాతం వరకు, గ్రామీణుల్లో 17 శాతం వరకు నిర్ధారించబడింది. 2016 గణాంకాల ప్రకారం రక్త పోటు కారణంగా 1.63 మిలియన్ల మరణాలు నమోదైనాయని తేలింది. 18 - 25 మధ్య వయస్కుల్లో కూడా 10 శాతం మందికి బిపీ సమస్య ఉండడం విచారకరం. హృదయనాళ సంబంధ రుగ్మతగా బిపీని 'సైలెంట్ కిల్లర్'గా పిలుస్తారు. వయస్సు 60 దాటిన వయోజనులకు బిపీ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. భారత్‌లో రక్త పోటు రుగ్మతతో 80 మిలియన్ల ప్రజలు, అనగా ప్రతి ఐదుగురిలో ఒక వయోజనుడు (19 శాతం) బిపీ రుగ్మతతో బాధ పడుతున్నాడు. వీరిలో 15 శాతం చికిత్స తీసుకోవడం, 49 శాతం నియంత్రించలేని బిపీ రోగులు ఉన్నారని తేలింది.

**రక్త పోటు కారణాలు/లక్షణాలు:**

రక్త పోటుకు కారణాలుగా పొగాకు ఉత్పత్తుల వాడకం, మధు మేహం ఉండడం, కొలెస్టరాల్ అధికమవడం, స్థూలకాయం, లవణ అధిక వినియోగం, ఆల్కహాల్ సేవనం, అధిక మానసిక ఒత్తిడి, అనువంశిక కారణం లాంటివి చెప్పవచ్చు. అధిక బిపీకి లక్షణాలుగా తల నొప్పి, దృష్టి దోషం, శ్వాస మందగించడం, ముక్కుల నుండి రక్తం కారడం, ఫాటిగ్యు, న్యూసియా లాంటివి గమనించారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

బిపీని నియంత్రించడం, రాక ముందే జాగ్రత్తలు తీసుకుంటూ ఆకుకూరలు, బెర్రీస్, పాలు/పెరుగు, ఓట్‌మీల్, అరటి పండ్లు, చేపలు, టమాటో, గోధుమలు, జొన్నలు, గ్రీన్ పీస్, ఉల్లి, పొప్పడి పండు, ఉసిరి, మజ్జిగ, ఓట్స్ లాంటి ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలి. లవణం, చక్కర, జంక్ ఫుడ్, కొవ్వులను పూర్తిగా తగ్గించాలి. పొగాకు, ఆల్కహాల్, ఉప్పు వాడకాలను కూడా పూర్తిగా తగ్గించాలి. వ్యాయామం, నడక, యోగా, ధ్యానం, 6 - 7 గంటల నిద్ర ఉండాలి. ఇంటి భోజనాన్ని మాత్రమే తీసుకోవాలి. లిఫ్టుకు బదులు మెట్ల మార్గాన్ని ఆశ్రయించాలి.

ప్రతి ఏటా ఇండియాలో దాదాపు 10 మిలియన్ల మరణాలు బిపీ సంబంధ కారణాలతో జరుగుతున్నాయి. బిపీ అంటువ్యాధి కాదని, మన అలవాట్లతో నివారించడం, నియంత్రించడం చేయవచ్చని తెలుసుకోవాలి. బిపీ రాకుండా పరిపూర్ణమైన జీవనశైలిని పాటిస్తూ, రక్త పోటు సమస్య లేని భారతాన్ని నిర్మించుటలో మనందరం సహకరిద్దాం, ముందు జాగ్రత్త పడదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# హంగిర్గా శివారులో పేకాట రాయుళ్ల అరెస్టు

**మే 16** తానూర్ : మండలంలోని హంగిర్గా గ్రామ శివారులో పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. పక్క సమాచారం మేరకు గురువారం గ్రామ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాడుతున్న నలుగురిని పట్టుకొని వారి దగ్గరి నుంచి రూ.11వేల 2వందల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శ్రీ ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్ధులకు సన్మానము



**16, మే, 2024. వరంగల్ న్యూస్:**
గురువారం రోజు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పదవ తరగతి%శీ% ఇంటర్మీడియట్ విద్యార్థులు 20 24 సం! వరంగల్, హన్మకొండ, కాజిపేట్ పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి మాత పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన సుమారు 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యూర్ వెండి మెడల్,మేమెంటో, శాలువాతో పరపతి సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ సత్కరించినారు. తదుపరి విద్యార్థిని, విద్యార్థులకు దేవస్థాన అర్చకులు రామాచారి, కృష్ణమాచారి వేద ఆశీర్వచనములు కావించినారు. ఈ సందర్భంగా ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎంత ప్రతిభ ఉన్నా రిజర్వేషన్ల అడ్డు కారణంగా ఉన్నత ఉద్యోగాలలో వెనుకబడి ఉన్నారు. పిల్లల భవిష్యత్తు ఇప్పటినుండే వారి జీవితానికి పునాది రాయి లాంటిది.పిల్లలు అందరూ మంచి విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాల్లో ఉండి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, సమాజాన్ని గౌరవించాలని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరినారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించుట కొరకు ప్రతి సంవత్సరం ఈ యొక్క సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపినారు. అలాగే పిల్లల పట్ల శ్రద్ధ కలిగి విద్యార్థులు ఆత్మస్థైర్యం నింపి, భవిష్యత్తు జీవిత పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు. వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని వారిని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను,రిటైర్ ఉపాధ్యాయులను, ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు అకినేపల్లి సత్యనారాయణ, బెజుగం రజినీకాంత్, వెలగందుల రమేష్, కుంచం వీరభద్ర రావు,మాజీ మున్సిపల్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ తోట నవీన్, మరియు సంగ కార్యవర్గ సభ్యులు, సంగ సభ్యులు, పురప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేసినారు.

## దమ్మపేట స్మశానవాటిక ప్రజలదా కాదా?




**దమ్మపేట మే 16**
దమ్మపేట(మం) దమ్మపేట మండల కేంద్రంలో గల ప్రధాన హిందూ స్మశాన వాటిక నందు చనిపోయిన వారి యొక్క అంతిమ కార్యక్రమం చేసుకోనే కనీస అవకాశం లేకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి తన ఇష్టారాజ్యంగా తన ఆధ్వర్యంలో నడిపిస్తున్నాడు అదే విధంగా అసలు స్మశాన వాటిక గేటు తాళాలు ఎవరి దగ్గర ఉంటున్నాయి చనిపోయిన వ్యక్తిని బయట పెట్టి తాళాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది కావునా దయచేసి గ్రామ ప్రజలు అలోచించగలరు ఈ విషయం పై తగిన చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు.

## కామ్రేడ్ యార్లగడ్డ విగ్రహం వద్ద, శిలా స్తూపం వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దమ్మపేట మే 16** అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో ఎర్ర జెండాని గుండెల నిండా మోసి సిపిఐ పార్టీకి, మండల ప్రజానీకానికి, నిరుపేద కుటుంబాల్లో చిరునవ్వును చూడటానికి తన రక్తాన్ని సైతం ధార పోసిన కామ్రేడ్ యార్లగడ్డ విగ్రహం వద్ద, శిలా స్తూపం వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్వతనేని ప్రసాద్ , ముళ్ళపూడి వెంకన్న , షేక్ పాషా , శ్రీధర్ , వెంకయ్య , మోరంపూడి నాగేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమును పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్



**16,మే, 2024. వరంగల్ న్యూస్:**
వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను గురువారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలలో వినియోగించి భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్బుక్, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఉన్న సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్లు,అర్ఐ, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం



**జూలూరుపాడు**
**మే,16**, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో, పీహెచ్సీ సిబ్బంది డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, నీటి పాత్రలకు మూతలు పెట్టి ఉంచాలని, దోమతెరలను, దోమలను వికర్షించే ఔషధాలను వాడాలని, దోమల తావులను గుర్తించి నాశనం చేయాలని, ప్రజలు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలని, దోమల నివారణకుతగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ దే విజయం



**ములకలపల్లి**
**మే 16** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో గురువారం రోజు మాట్లాడుతూ మండలలో ని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలియజేశారు. దీన్ని ఉద్దేశించి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దే విజయం అని ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయానికి తిరుగు లేదని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీని ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తుందని. ఇచ్చిన మాటకు తప్పకుండా ఆరు గ్యారంటీలను నూరు ఆరైనా ఆరు నూరైనా కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు 200 యూనిట్లు కరెంటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఆగస్టు నెలలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేసి చూపిస్తా అని కూడా అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను కట్టుబడి ఉండే పార్టీ అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. గత బి ఆర్ ఎస్ పాలల్లో ఉత్తిత్తి మాటలు చెప్పే ప్రభుత్వం కాదని ఏ ఒక్క రుణమాఫీ కూడా రైతుకు సక్రమంగా రుణమాఫీ చేయలేదని చెప్పారు. మాట ఇచ్చింది అంటే మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ అని అనడం జరిగింది. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డి తిరుగులేదని ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు అన్నారు.

### సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కారుటూరి కృష్ణ అమ్మ దిశ దినకర్మలలో పాల్గొనీ ప్రగడ సానుభూతి చేసిన బీ క్కుమల్ల సుధాకర్




**ములకలపల్లి మే 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం సుబ్బనపల్లి గ్రామంలో సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కరుటూరి కృష్ణ అమ్మకి కరుటూరి సీతమ్మ దశ దినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలుమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ములకలపల్లి గ్రామ ప్రముఖులు బిక్కు మల్ల సుధాకర్ పుష్పాల చందర్రావు శనగపాటి రవి కుంచారపు శ్రీనివాసరావు పువ్వాల జానకి బొమ్మ కంటి కామేష్ మరియు పత్రికా విలేకరులు సాక్షి రిపోర్టర్ బండారి శివ నవ తెలంగాణ రిపోర్టర్ ఎలమంచిలి సునీల్ తదిరులు పాల్గొన్నారు.

## కరుటూరి సీతమ్మకి నివాళులు అర్పిస్తున్న అంజి ప్రభాకర్ రావు




**ములకలపల్లి మే 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంసుబ్బన్నపల్లి గ్రామంలో జరిగిన మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ తల్లి సీతమ్మ దశ దిన కర్మ లో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించిన ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటిసి బత్తుల అంజి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి సురభి రాజేష్ యువజన కాంగ్రెస్ నాయకులు కటికనేని ఆదిత్య నివాళులు అర్పించారు.

## కేరళ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి నీ దర్శించుకున్న పొంగులేటి మరియు ఎమ్మెల్యేలు



**దమ్మపేట మే 15** కేరళ రాష్ట్రంలోని శభరిమలై అయ్యప్ప స్వామి సన్నిధికి వెళ్లి ఆ హరిహర పుత్రుడను వేడుకోవడం ఆ మొక్కులు తీర్చుకున్నారు ఇటీవలే జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు సజావుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా జరగటంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని ఆ అయ్యప్ప స్వామిని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర ఎంఎల్ఏ లు, ముఖ్యనాయకులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజాకార్యక్రమం లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# పెద్దమ్మ తల్లి జాతర



**జూలూరుపాడు మే,16:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, రామచంద్రపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతరను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ పెద్దమ్మ తల్లిని ఊరేగింపుగా బోనాల నెత్తుకొని తీసుకువెళ్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని ప్రతిష్టించి, అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఊరిలో పాడిపంటలు, పిల్లా పాప, గొడ్డు గోదా, చల్లంగా ఉండాలని, సమృద్ధిగా పంటలు పండాలని, అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి జాతరకు గ్రామస్తులు తమ బంధువులను, ఆడపడుచులను, స్నేహితులను ఆహ్వానించడంతో రామచంద్రపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ జాతరలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారంతోనే న్యాయం

**నిజామాబాద్,మే16:** బిసిలను అణగదొక్కుతూ ఇప్పటికీ అగ్రవర్ణాలే రాజ్యమేలుతున్నారని బీసీ సంక్షేమసంఘ నేతలు ఆరోపించారు. బీసీలకు సామాజిక భద్రత కల్పించడానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా బీసీ యాక్టును తీసుకురావాలని డిమాండ్ చేశారు. అరవై ఏళ్ల స్వాతంత్ర్యదేశంలో బీసీలకు అన్నివిధాలా అన్యాయం జరిగిందన్నారు. జనాభాప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరముందని చెప్పారు. కొత్తగా ఏర్పడే పార్లమెంటులో బీసీలకు 50శాతం రిజిర్వేషన్లు కల్పిస్తూ బీసీబిల్లును పెట్టాలని అన్నారు. ముస్లింలకు బీసీలతో కాకుండా ప్రత్యేకకోటా ద్వారా రిజర్వేషన్లు వర్తింపజేయాలని సూచించారు. ఈమేరకు కేంద్రానికి నివేదించాలన్నారు. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడంలేదని వాపోయారు.

## కంచె తీసిన అందాల ఆరబోత

మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన 'కంచె' సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్నముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు అంతకు ముందు తెలుగు లో ఒకటి రెండు సినిమాలు చేసినా కూడా అవి పెద్దగా సక్సెస్ ని తెచ్చిపెట్టడం లో విఫలం అయ్యాయి. కంచె తో ఈ అమ్మడు బిజీ అయ్యింది.
పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించిన ప్రగ్యా జైస్వాల్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంది. తాజాగా మరోసారి ఆకట్టుకునే అందంతో ఈ అమ్మడు అదరగొట్టింది. క్లీవేజ్ షో తో మతి పోగొట్టింది. సాధారణంగానే ప్రగ్యా అందాల ఆరబోత ఫోటోలు తెగ షేర్ చేస్తుంది. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందాల విందు తో సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. ఆకట్టుకునే అందాల ప్రగ్యా పోటోలు ఎప్పటిలాగే నెట్టింట వైరల్ అవుతూ ఈమె అందపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందుకే ఈమె ఎంతటి స్కిన్ షో చేసినా, చీర కట్టు లో కనిపించినా కూడా చూపు తిప్పుకోలేం అన్నంతగా ఆకట్టుకుంటూ ఉంది. మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఈ ఫోటోలతో సందడి చేస్తున్న ప్రగ్యా కి ఎందుకు ఆఫర్లు అంతగా రావడం లేదని నెటిజన్స్ కొందరు ఈ ఫోటోలు చూసిన తర్వాత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.







## లిల్లీ పెద్దగానే ప్లాన్ చేసిందే!

లిల్లీ పాత్రతో అనుపమ పరమేశ్వరన్ యూత్ లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. 'టిల్లుస్క్వేర్' తో మరో భారీ బ్లాక్ బస్టర్ పడటంతో! అమ్మడి పేరు మారుమ్రోగిపోతుంది. అమ్మడిలో సిసలైన నటి ఇప్పుడిప్పుడే బయట పడుతుందంటూ నీరాజనాలు అందుకుంటుంది. ఇప్పుడీ సక్సెస్ అమ్మడికి ఇబ్బడి ముబ్బడిగా అవకాశాలు తెచ్చి పెడుతుంది. ప్రస్తుతం %-%పరదా%-%తో పాటు ఓ మాలీవుడ్ సినిమా చేస్తుంది. ఈ రెండింటి గురించి అందరికీ తెలిసిందే.
అమ్మడు కమిట్ అయిన ప్రాజెక్ట్ ల గురించి తెలిస్తే మాత్రం షాక్ అవ్వాల్సిందే అంటున్నారు. అవును %-%టిల్లు స్క్వేర్%-% విజయం తర్వాత తెలుగులోనే ఐదారు సినిమాలకు కమిట్ అయిందన్న విషయం ఫిలిం సర్కిల్స్ లో చర్చకొస్తుంది. ఆ వివరాలన్నింటిని అనుపమ గోప్యంగా ఉంచిందని..ప్రాజెక్ట్ లు ప్రారంభమయ్యే సమయంలో చెప్పాలని ప్లాన్ చేసుకుందిట. అందులో ఓ రెండు సినిమాలు స్టార్ హీరోలతోనూ ఉన్నాయట. వాటిలో హీరోయిన్ పాత్రా? కీలక పాత్రా? అన్నది తెలియదు గానీ అగ్ర హీరోల సినిమాలని బలంగా వినిపిస్తుంది.
అందులో ఒకటి నందిని రెడ్డి కొత్త ప్రాజెక్ట్ అని సమాచారం. అలాగే అమ్మడు ఐటం పాటలకు సైతం సై అనేసిందని టాక్ వినిపిస్తుంది. స్టార్ హీరోల చిత్రాల్లో అన్ కండీషన్లగా పెర్ఫార్మెన్స్ చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదని లీకులిస్తుందిట. మొత్తానికి ఈ లీకులు చూస్తుంటే అనుపమ సెకెండ్ ఇన్నింగ్స్ ని భారీగానే ప్లాన్ చేసినట్లు కనిపిస్తుంది. మొదటి ఇన్నింగ్స్ లో చేసిన తప్పులు సెకెండ్ ఇన్నింగ్స్ లో దొర్లకుండా ముందే జాగ్రత్త పడుతుంది.
ఆడియన్స్ ..ఇండస్ట్రీ పల్స్ పట్టుకుని అనుపమ ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తుంది. %-%రౌడీబోయ్స్%-% తోనే అనుపమలో ఈ ఛేంజ్ వచ్చింది. అప్పటివరకూ మడి కట్టుకున్న అమ్మడు అందులో హద్దులు చెరిపేసి నటించింది. హీరోతో పెదవి ముద్దుల్లో తేలిపోయింది. రొమాంటిక్ సీన్స్ తానేం తక్కువ కాదని నిరూపించింది. ఆ సినిమా విజయం...కార్తీకేయ-2 సక్సెస్ అటుపై టిల్లు తో ఘాటైన రొమాన్స్ తో కెరీర్ నే మార్చేసుకుంది.

## స్విమ్ సూట్ లో శోభిత.. వారెవ్వా!!

టాలీవుడ్ యంగ్ హీరో రూమరింగ్ గర్ల్ ఫ్రెండ్.. అదేనండీ శోభితా ధూళిపాళ్ల.. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. సినిమాలు, వెబ్ సిరీసులతో ఆకట్టుకుంటోంది. ఏపీ తెనాలి ముద్దుగుమ్మ అయిన శోభిత.. హాలీవుడ్ లో కూడా ఛాన్సులు అందుకుంటూ సత్తా చాటుతోంది. ఆమె ఇంగ్లీష్ డెబ్యూ మూవీ మంకీ మ్యాన్.. గత నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓవైపు సినిమాల్లో ఫుల్ బిజీ బిజీగా గడుపుతూనే.. మరోవైపు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతుంటుంది. నాగచైతన్యతో కలిసి ఆమె ఈ మధ్య వెకేషన్ కు వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇన్ స్టాలో డైలీ అప్డేట్స్ ఇస్తూ తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో నెటిజన్లకు కిక్కిచ్చే పోజులు ఇస్తుంటోంది. రకరకాల స్టిల్స్ తో కుర్రకారును మైమరపిస్తుంటోంది. చీరల్లో కూడా నెట్టింట హీట్ పుట్టిస్తుంటోంది. తాజాగా GQ India మ్యాగ్ జైన్ పై దర్శనమిచ్చింది. స్విమ్ సూట్ వేసుకున్న శోభిత.. సైకిల్ తొక్కుతున్నట్లు పోజు ఇచ్చింది. ఓర చూపుతో అట్రాక్ట్ చేస్తోంది. థైస్ షోతో మైండ్ బ్లాక్ చేస్తోంది. ఎద అందాలతో కవ్విస్తోంది. మ్యాగ్ జైన్ బ్యానర్ పేజీ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. వైజాగ్ టూ లాస్ ఏంజిల్స్.. విన్నింగ్ స్ట్రీక్ లో శోభిత అంటూ క్యాప్షన్ ఇచ్చారు GQ India నిర్వాహకులు. శోభిత అందానికి నెట్టింట సెగలు పుడుతున్నాయని కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. థైస్ షోకు క్లీన్ బౌల్డ్ అయ్యామని అంటున్నారు. ఎండల వేడికి శోభిత అందాల వేడి తోడు అయిందని చెబుతున్నారు. GQ India పోస్ట్ ను రీ షేర్ చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్నారు. గ్లామర్ గేట్లు ఎత్తేసి ఫిదా చేస్తోందని సందడి చేస్తున్నారు. పెళ్లెప్పుడు పిల్ల అని అడుగుతున్నారు. అయితే 2016లో అనురాగ్ కశ్యప్ తెరకెక్కించిన రామన్ రాఘవ్ 2.0తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది శోభిత. ఆ తర్వాత టాలీవుడ్ లో అడవి శేష్ మేజర్ సినిమాలో కీలక పాత్రలో యాక్ట్ చేసి ఆకట్టుకుంది. ఇక కోలీవుడ్ లో పొన్నియన్ సెల్వన్ రెండు పార్టుల్లో మహారాణిగా కనిపించి మంచి పేరు సంపాదించుకుంది. అలా అన్ని భాషల్లో సినిమాలు చేస్తూ సందడి చేస్తోంది. మరి అమ్మడి కొత్త మూవీలు ఎలా ఉంటాయో చూడాలి.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com